యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన యోగా గురువులు

జిల్లాకేంద్రంలో యోగా దినోత్సవంలో పాల్గొన్న 12 బెటాలియన్ సిబ్బంది, ఎన్‌సీసీ కెడెట్లు

రెంజల్ ఆదర్శ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

జిల్లా కోర్టులో యోగా దినోత్సవంలో పాల్గొన్న జడ్జి సునీత కుంచాల

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూన్ 21 : జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సాధకులు యోగాసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా గురువులను ఈ సందర్భంగా సన్మానించారు.

జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్‌లో నెహ్రూయువజన కేంద్రం, ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు రామచంద్ర ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులు యోగా ఆసనాలు వేశారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారాం, జిల్లా యువజన అధికారిణి శైలీ బెల్లాల్, ఆయూష్ అధికారి రమణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సీఎస్ఐ కళాశాల గ్రౌండ్స్‌లో 12వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ విష్ణు ప్రకాశ్ నాయర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కెడెట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్.. జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బీతో హాజరై యోగాపై అవగాహన కల్పించారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులు ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రి ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, యోగాసనాలు ప్రదర్శించారు. డిచ్‌పల్లి మండలకేంద్రంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌సెటీ)లో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం, రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ ఆంజనేయులు, డాక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 32 మంది రక్తదానం చేశారు. టీయూలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ యాదగిరి హాజరై మాట్లాడారు. యోగా ప్రాముఖ్యతను మనదేశం ప్రపంచానికి నేర్పించడం గర్వకారణమన్నారు. ధర్పల్లి మండలంలో ఎంపీడీవో బాలకృష్ణ ఉపాధి హామీ కూలీలతో యోగాదినోత్సవాన్ని నిర్వహించారు. లిటిల్‌హార్ట్స్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. సిరికొండ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ నాయకులు, యువకులు యోగాసనాలు వేశారు. కోటగిరి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులో పతంజలి సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ మహాజన్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో యోగా గురువులు రామచంద్ర, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రశాంతి, హారతి, కమలా వాణి, ప్రశాంత్‌ను సన్మానించారు. పొతంగల్ మండల కేంద్రంఓలని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో ఆయుష్, వైద్య శాఖ ఆధ్వర్యంలో యోగాదినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులో యోగా సనాలు వేయించారు. జిల్లాకేంద్రంలోని ఆర్యసమాజంలో పతంజలి, శివాజీనగర్‌లోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో భారత్ స్వాబిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆధ్వర్యంలో యోగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టులో నిర్వహించిన యోగాదినోత్సవంలో జడ్జి సునీత కుంచాలతో పాటు ఇతర జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.పెద్దన్న ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) వలంటీర్లు, సిబ్బంది యోగాసనాలు వేశారు. బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు యోగాసనాలు వేసి అలరించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎంఈవో నాగనాథ్, శ్రీ విజయసాయి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్‌లో యోగా డే నిర్వహించారు. వేల్పూర్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఏర్గట్లలో ఉపాధి హామీ కూలీలు, మేట్లతో అధికారులు యోగాసనాలు వేయించారు. ఎంపీవో శివచరణ్, ఏపీవో వెంకటేశ్, జీపీ కార్యదర్శి జాకీర్, టీఏ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజన్న పాల్గొన్నారు. ఆర్మూర్ కోర్టు ప్రాంగణంలో యోగా గురువు హిమబిందు న్యాయవాదులకు వివిధ యోగా సనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, అడిషనల్ పీపీ శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు. రెంజల్ రెంజల్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో యోగాసనాలను వేయించినట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. సాటాపూర్ భవిత పాఠశాలలో దివ్యాంగులైన మూగ పిల్లలకు సైన్ లాంగ్వేజ్ యోగాసనాలను వేయించినట్లు మాస్టర్ విశ్వనాథ్ తెలిపారు.

ఆర్మూర్ కోర్టు ప్రాంగణంలో ..

కొత్తపల్లిలో యోగా చేస్తున్న ఉపాధిహామీ కూలీలు, అధికారులు

ఏర్గట్లలో ఉపాధిహామీ కూలీలతో కలిసి యోగా చేస్తున్న అధికారులు

డిచ్‌పల్లి మండలం రాంపూర్ జడ్పీహెచ్ఎస్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు

'ధరణి' దరఖాస్తులను పరిష్కరించండి

కలెక్టర్‌తో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, జూన్ 21: ధరణి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతుకూ ప్రయోజనం చేకూరేలా చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తులపై పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మండలంవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్చించారు. తహసీల్దార్లు నాలుగు రోజుల్లో అన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్, సక్సెషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలు డాటా కరెక్షన్, టీఎం-33 తదితర అంశాలపై తహసీల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా నివేదికను రూపొందించి ఆర్డీవో లాగిన్‌కు పంపించాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతిపై రోజువారీగా పరిశీలించాలని ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు

బెటాలియన్‌లో ఉచిత వైద్యశిబిరం

డిచ్‌పల్లి, జూన్ 21 : డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాశ్ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్-హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ శ్రేయస్, డాక్టర్ విక్రమ్‌గౌడ్ బెటాలియన్ సిబ్బంది, శిక్షణలో ఉన్న ఎస్సీటీపీసీకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ విజయసారథి, అసిస్టెంట్ కమాండెంట్ శరత్‌కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రీవాల్యూషన్, రీకౌంటింగ్ షెడ్యూల్ విడుదల

డిచ్‌పల్లి, జూన్ 21 : టీయూ పరిధిలోని బీఎడ్ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు సంబంధించి బీఎడ్ రీవాల్యూషన్, రీకౌంటింగ్ షెడ్యూల్ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్ రీవాల్యూయేషన్ రూ.500, రీకౌంటింగ్‌కు రూ. 300 ఈనెల 27వ తేదీలోగా చెల్లించాలని సూచించారు.

ఘనంగా బోనాల ఊరేగింపు

ధర్పల్లిలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న గంగపుత్రులు

ధర్పల్లి, జూన్ 21 : మండలకేంద్రంలోని పెద్దచెరువు కట్టపై గంగమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ధర్పల్లి, సీతాయిపేట్ గ్రామాల గంగపుత్ర సంఘం సభ్యులు శుక్రవారం బోనాలను ఊరేగించారు. గంగమ్మకు బోనాలు సమర్పించి పూజలు చేశారు. నేడు (శనివారం) వార్షికోత్సవం, జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. రుద్రూర్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ పండుగ నిర్వహించారు. గంగమ్మకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి, చెరువులో తెప్పలు వదిలి మొక్కులు చెల్లించుకున్నారు.

జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న సద్గురు దత్తాత్రేయ మందిరంలో శుక్రవారం సాయంత్రం 108 మంది సుహాసినులతో సౌందర్యలహరి శతగళార్చన సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌందర్యలహరి ప్రాముఖ్యతను వేద పండితులు, శాక్త పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేలేటి పవన్ వివరించారు. సద్గురుధామం వ్యవస్థాపకుడు ఇప్పకాయల హరిదాస్, ఆలయ ప్రతినిధి లింగారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు.

– సుభాష్‌నగర్, జూన్ 21

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BODHAN.
O.S.No. 167 OF 2023
Between:
Parchuri Nageshwar Rao Plaintiff
V/s
Syed Sarwar Hussain Defendant
To
SYED SARWAR HUSSAIN S/o.Late Saddam Hussain, aged 57 years, Occ: Labour R/o.H.No. 2-119, Achanpally, Bodhan. Dist. Nizamabad.
That the plaintiff filed the above suit against you for specific performance. The above case is stand posted on 25-06-2024 for your appearance before the Junior Civil Judge Court Bodhan.
Therefore you are hereby directed to appear before the above court on or before 25-06-2024 at 10.30 AM either personally or through pleader, if you fail to appear the matter will be heard exparte and decided on merits in your absence.
By order of the court.
Sd/- K.SUBBA RAO, Advocate
Bodhan, Cell:94400 04201

ఎన్డీఏ దిష్టిబొమ్మ దహనం

ఎన్టీఏ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి/ ఆర్మూర్ టౌన్, జూన్ 21 : నీట్, నెట్ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైన అసమర్థ ఎన్టీఏ ప్రభుత్వాన్ని ప్రక్షాళన చేయాలని ఏబీవీపీ -టీయూ శాఖ నాయకులు అన్నారు. టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్డీఏ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జాతీయకార్యవర్గసభ్యుడు శివ మాట్లాడుతూ.. నీట్, నెట్‌లో నెలకొన్న అవకతవకలపై సీబీఐతో విచారణ చేయించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు నరేందర్ డిమాండ్ చేశారు.

ఏఈ రవిచంద్రకు సీఎండీ నివాళి

శక్కర్‌నగర్, జూన్ 21: బోధన్ రూరల్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రవి చంద్ర ఈనెల 20న మృతి చెందగా ఆయన భౌతికకాయానికి శుక్రవారం టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఈలు వెంకటరమణ, ముక్తార్, హరిచంద్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, ఏఈలు పాల్గొన్నారు.

తూముకు మరమ్మతు చేయించాలి

బోధన్ రూరల్, జూన్ 21: మండలంలోని ఊట్‌పల్లి ఊర చెరువు తూముకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి శుక్రవారం విన్నవించారు. ఊర చెరువు తూము సరిగా లేక నీరు ఆగడం లేదని, మరమ్మతులు చేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను పిలిపించి, మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

రెంజల్, జూన్ 21: మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ మండల విద్యావనరుల కేంద్రంలో సిబ్బందికి ఏజెన్సీ నిర్వాహకులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఎనిమిది నెలలుగా బిల్లులు అందక అప్పులపాలవుతున్నామని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం కింద మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు రూ.500కు గ్యాస్ సిలిండర్‌తోపాటు గౌరవ వేతనం రూ.వెయ్యి ఇవ్వాలని కోరారు. పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఏజెన్సీ నిర్వాహకులు లక్ష్మి, స్వరూప, జయమ్మ, సాహేరా బాను, గంగామణి పాల్గొన్నారు.

ఆర్వోబీ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఆర్వోబీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎంపీ అర్వింద్

మాక్లూర్, జూన్21: మండలంలోని అడవి మామిడిపల్లి వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈ ప్రభాకర్‌ను ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆదేశించారు. ఆర్వోబీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు ఆలస్యంగా కొనసాగడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నాలుగు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఈఈ పేర్కొన్నారు.

థైరాయిడ్ క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం

సారంగాపూర్, జూన్ 21 : రూరల్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన స్మృతిమ అనే బాలిక థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నది. ఆమె తండ్రికి సైతం వెన్నుపూస శస్త్రచికిత్స జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికకు 'మీ కోసం మేము సేవా సంస్థ' ప్రతినిధులు శుక్రవారం రూ.10 వేలు అందజేశారు. దాతలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రఘుపతి లక్ష్మయ్య, పవన్, గంగాధర్, వెంకటేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెండోసారి ఎంపీగా గెలవడంతో పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– ఖలీల్‌వాడి, జూన్ 21

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల రేడియాలజీ విభాగానికి ఐదు ఎండీ, పీజీ సీట్లను జాతీయ మెడికల్ కౌన్సిల్ శుక్రవారం మంజూరు చేసింది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమోహన్, సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌కు రేడియాలజీ విభాగం వైద్యులు, సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– ఖలీల్‌వాడి, జూన్ 21

సంక్షిప్తంగా..

- **విద్యార్థుల సంఖ్య పెంచాలి-** ఎడపల్లి, జూన్: మండలంలోని జానకంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని హెచ్ఎం జోన్స్‌ను ఆదేశించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు.
- **ఇంటర్ కళాశాలల్లో ఫీజులు, వసతులపై విచారణ చేపట్టాలి -** ఖలీల్‌వాడి, జూన్ 21 : జిల్లావ్యాప్తంగా ఇంటర్ కళాశాలల్లో ఫీజులు, వసతులపై విచారణ చేపట్టాలని శుక్రవారం యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. కళాశాలల్లో కనీస వసతులు లేకుండా, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.
- **ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి -** ఖలీల్‌వాడి, జూన్ 21 : ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ నాయకులు జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఉమామహేశ్వర్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనుభవం ఉన్న డ్రైవర్లను నియమించాలని, అన్ని బస్సులకు ఫిట్‌నెట్ పరీక్షలు నిర్వహించాలని కోరారు.
- **విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాల అందజేత-** చందూర్/ రుద్రూర్/ బోధన్ రూరల్, జూన్ 21 : చందూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండలకేంద్రానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. తన కుమారుడు విశ్వాస్ జ్ఞాపకార్థం సామగ్రిని అందజేసినట్లు చెప్పారు. రుద్రూర్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పావని పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాలూరాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద సహకార సంఘం ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. పీఆర్టీయూ జిల్లా నాయకుడు ఇల్తేపు శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగారాం, శంకర్, లక్ష్మణ్, రాజేందర్, శంకర్, సాయి, లక్ష్మి పాల్గొన్నారు.
- **జయశంకర్ సార్‌కు ఘననివాళి -** సిరికొండ/వేల్పూర్/ఆర్మూర్‌టౌన్, జూన్ 21 : తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌సార్ వర్ధంతిని సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బబ్బుర్ ప్రతాప్, రేగుళ్ల రాములు, మండాజీ దయాకర్, మోహన్‌దాస్, కన్నెపల్లి దత్తు, నరేశ్, రమేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పయనవాడిలో రాంనగర్‌కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు నివాళులర్పించారు. కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, కాలనీవాసులు పాల్గొన్నారు.
- **అంగన్‌వాడీ టీచర్లకు ముగిసిన శిక్షణ -** రుద్రూర్/ ఆర్మూర్‌టౌన్, జూన్ 21 : రుద్రూర్ మండల సమీకృత భవనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మూడురోజులుగా కొనసాగిన శిక్షణ శుక్రవారం ముగిసింది. అంగన్‌వాడీ టీచర్లకు 3-6 ఏండ్ల చిన్నారులకు బోధించే విధానంపై శిక్షణఇచ్చినట్లు బోధన్ సూపర్‌వైజర్ ఆసియాబేగం తెలిపారు. సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో జ్యోతి అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.
- **తైబజార్ వేలం -** ఆర్మూర్‌టౌన్, జూన్21: తైబజార్ వేలం పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. రూ.22 లక్షల 86 వేలకు వనం సురేశ్ తై బజార్‌ను దక్కించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ గత శనివారం వేలం నిర్వహించగా తాము నిర్ణయించిన ధర రాకపోవడంతో వాయిదా వేశామని తెలిపారు. శుక్రవారం మళ్లీ వేలం నిర్వహించామని చెప్పారు.
- **ఎల్‌వోసీ అందజేత-** మోర్తాడ్, జూన్ 21: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌కు చెందిన భూమన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చేరాడు. ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3,75,000 విలువైన ఎల్‌వోసీని నాయకులు అందించారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
- **గుర్తు తెలియని మృతదేహం లభ్యం-** మాక్లూర్, జూన్21: అడవి మామిడిపల్లి శివారులోని ఊర చెరువులో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. చెరువులో నాలుగు రోజుల క్రితం పడి మృతి చెంది ఉంటాడని పేర్కొన్నారు. మృతుడికి సుమారు 35 ఏండ్లు ఉంటాయని తెలిపారు.
- **విరాళం అందజేత-** ముప్కాల్, జూన్ 21: మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ నాయకుడు పద్మా కిషన్ అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం శుక్రవారం రూ.2,11,116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.
- **స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం-** కోటగిరి, జూన్ 21 : కోటగిరి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి సవితా రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం 7670840995 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.
- **చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ -** ఇందల్వాయి, జూన్ 21 : మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణను శుక్రవారం నిర్వహించారు. జిల్లాఅధ్యక్షుడు గూపన్‌పల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దత్తు, సంజీవ్‌రెడ్డి, రఘు, సుమన్ పాల్గొన్నారు.

సీతారామ ఆశ్రమంలో సామూహిక రామార్చన

- పూజలు చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

రెంజల్, జూన్ 21: మండలంలోని కందకుర్తి గోదావరి నది ఒడ్డున ఉన్న సీతారాం త్యాగి మహరాజ్ సంత్ ఆశ్రమంలో శుక్రవారం సామూహిక రామార్చన కార్యక్రమం ప్రారంభమైంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విరామం ఇవ్వకుండా రామార్చన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఏటా ఏరువాక పౌర్ణమి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రామార్చన కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

ఐఐటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను అభినందిస్తున్న కెనరా బ్యాంకు అధికారులు, సిబ్బంది

ఖలీల్‌వాడి, జూన్ 21 : ఐఐటీ పరీక్షలో ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులను కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. హైదరాబాద్ రోడ